క్లుప్తంగా

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌కు సన్మానం



పర్వతగిరి : రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు ఆదివారం శాలువాతో సన్మానించారు. తొలుత ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాజయ్య రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా నియమితులవడంపై హర్షం వ్యక్తం చేశారు.

సీఐ రమణమూర్తికి..



నర్సంపేట : నర్సంపేట టౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన రమణమూర్తిని తెలంగాణ జన సమితి (టీజేఎస్) జిల్లా అధ్యక్షుడు షేక్ జావేద్, నాయకులు ఆదివారం శాలువాతో సన్మానించారు. తొలుత సీఐకి వారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మహ్మద్ సంధాని, మహ్మద్ యూసుఫ్, మహ్మద్ ఇర్ఫాన్, మహ్మద్ హర్షద్ పాల్గొన్నారు.

ఎంఎస్పీ ఆధ్వర్యంలో..



నర్సంపేట రూరల్ : ఎంఎస్పీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాయకులు సీఐ రమణమూర్తిని శాలువాతో సన్మానించి పూలబొకే అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కళ్లెపల్లి ప్రణయ్‌దీప్, తడుగుల విజయ్, అందె రవి, జలగం రమేశ్, జన్ను సాంబయ్య, బొజ్జ తారకం, చింతం సిద్ధూ పాల్గొన్నారు.

సీఐ బాబూలాల్‌కు..



గీసుకొండ : స్థానిక సీఐ బాబూలాల్‌ను బీజేపీ నాయకులు ఆదివారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, రైల్వే అడ్వయిజరీ బోర్డ్ సభ్యులు గట్టికొప్పుల రాంబాబు ఆధ్వర్యంలో 16వ డివిజన్ అధ్యక్షుడు గోదాసి అశ్విని‌కుమార్, మండల కమిటీ అధ్యక్షుడు జాన్ విక్రమ్, నాయకులు సుంకరి రాజు, సంకతాల శ్రీను, పోలెబోయిన భరత్, బైకని వెంకటేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో..



రాయపర్తి : శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎస్సై వడ్డె సందీప్‌కుమార్‌ను ఆదివారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు మర్రి వెంకటేశం, ఉపాధ్యక్షుడు నాగుల రాంబాబు, సహాయ కార్యదర్శి కుంట మధు, పెద్దగొల్ల రాజు, మాజీ అధ్యక్షుడు బండి లింగయ్య, నాయకులు చందు మల్లయ్య, చందు రాము, బక్కతట్ల సాయిలు, నూనె అనిల్, కసరబోయిన కుమార్, ఉడుత రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉషా దయాకర్‌రావు జన్మదిన వేడుక



రాయపర్తి : మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు జన్మదిన వేడుకను బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నయీం, ఎంపీటీసీ ఐత రాంచందర్, నాయకులు నర్సయ్య, అక్బర్, పురం అనిల్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి

గంగారం : తునికాకు సేకరణ టెండర్ ప్రక్రియ పూర్తిచేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) గంగారం, కొత్తగూడ మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు. మార్చి 3 నుంచి 5 వరకు తలపెట్టిన విప్లవ పార్టీల ఐక్యత మహాసభల పోస్టర్లను ఆదివారం పందెం గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దొంగ పేర్లతో చేసిన అవినీతి కుంభకోణంలో దోషులను శిక్షించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఈరెల్లి మల్లేష్, ఈక భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో సమస్యల తిష్ట



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలు తిష్ట వేశాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏడాదిగా నీటి సమస్య అపరిష్కృతంగా ఉంది. పూర్తిస్థాయిలో ఉద్యోగులూ లేని దుస్థితి నెలకొంది.

స్థానిక పీహెచ్‌సీలో 11 ఉప కేంద్రాలు ఉన్నాయి. 40 గ్రామ పంచాయతీల ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రతీరోజు సుమారుగా 100 మందికిపైగా ఓపీకి రావడం పరిపాటి. ఆస్పత్రిలో గర్భిణులకు ప్రత్యేక పరీక్షలే కాకుండా బీపీ, షుగర్, ఆరోగ్య మహిళ, టీబీ పేషెంట్లు, కుష్ఠు వ్యాధి, పాము, తేళ్లు, కుక్కలు, కోతులు కరిచిన వారికి, బోధకాలు, ఇలా అనేక రకాల సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యసేవలు అందిస్తున్నారు.

ఆస్పత్రిలో సమస్యలు

ఆస్పత్రిలో ప్రధానమైనది నీటి సమస్య. నీటి వసతి లేక మరుగుదొడ్లు, బాత్‌రూం నిరుపయోగంగా ఉన్నాయి. వైద్యసేవలు అందించే సమయంలో ల్యాబ్‌లో పరికరాలు, పలు రకాల వస్తువులు శుభ్రం చేయడానికి అవసరమైన నీళ్లు రావు. కాంటిజెంట్ వర్కర్ సాంబలక్ష్మి సమీపంలోని ఓ ఇంటి నుంచి ప్రతీరోజు బకెట్లతో నీరు తెచ్చి పెడుతోంది.

రూ.7 లక్షలు మంజూరు

ఆస్పత్రిలో అభివృద్ధి పనులు చేపట్టడానికి నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ద్వారా గతేడాది రూ.7 లక్షలు మంజూరయ్యాయి. సంబంధిత ఇంజనీర్ విద్యుత్ సమస్యను పరిష్కరించి నీటి, ప్లంబింగ్ పనులను వదిలేశారు. ఏడాదిగా నీటి సమస్య పరిష్కరించడం లేదని సిబ్బంది తెలిపారు.

సిబ్బంది కొరత

పీహెచ్‌సీలో ఫార్మసిస్ట్ లేని దుస్థితి. ల్యాబ్ టెక్నీషియన్ డిప్యూటేషన్‌పై నర్సంపేటకు వెళ్లారు. ఆయన కూడా లేనట్టే. ఆస్పత్రికి మరో ఫార్మసిస్ట్, సూపర్‌వైజర్, ఆఫీస్ సబార్డినేట్, ఆరుగురు ఏఎన్‌ఎంలు, సెకండ్ ఏఎన్‌ఎం, 11 మంది ఆశావర్కర్లను నియమించాల్సి ఉంది.

గది లేక చెట్టు కిందే సమావేశాలు

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు, సిబ్బంది చేస్తున్న విధులపై, అందిస్తున్న సేవలపై, అందించాల్సిన సేవలపై సమావేశాలు, సమీక్ష నిర్వహించడం సహజం. కాగా సమావేశ గది లేకపోవడంతో చెట్ల కిందే సమావేశాలు నిర్వహిస్తున్న పరిస్థితి నెలకొంది.

నీటి, విద్యుత్ సమస్యతో ఇబ్బందులు



ఆస్పత్రిలో నీటి, విద్యుత్ సమస్యతో ఇబ్బందులు తప్పడం లేదు. అంతా మహిళా ఉద్యోగులే. గర్భిణులు, పలు రకాల వ్యాధులతో బాధపడుతున్న మహిళలూ ఆస్పత్రికి వస్తారు. ప్రభుత్వం గతేడాది రూ.7 లక్షలు కేటాయించినా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవడం ఇబ్బంది పడుతున్నాం. సమస్యను ఇటీవల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. పనులు జరిగేలా చూస్తామని చెప్పారు.

-సరోజ, వైద్యాధికారి, చెన్నారావుపేట

ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేయాలి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న రామ్మోహన్, తదితరులు



మహిళలకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

● ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ శిబిరం

సంగెం : మహిళలు ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేయాలని మండలంలోని ఆశాలపల్లి గ్రామానికి చెందిన మన అమెరికా తెలుగు సంఘం (మాట) సభ్యుడు చిన్నాల రామ్మోహన్ యాదవ్ కోరారు. ఆ గ్రామంలో మాట, బన్ను ఆరోగ్య సేవ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఆదివారం నిర్వహించిన ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి ఆయన హాజరై మాట్లాడారు. స్వగ్రామానికి సేవ చేయాలనే తపనతో గ్రామ మహిళల సంక్షేమమే ధ్యేయంగా మన అమెరికా తెలుగు సంఘం (మాట) ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. మహిళలు క్యాన్సర్ లాంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాట అధ్యక్షుడు డాక్టర్ గనగోని శ్రీనివాస్, శ్యామల ప్రదీప్, ఇండియా కోఆర్డినేటర్ డాక్టర్ విజయ్‌భాస్కర్, వినోద్‌కుమార్, రిటైర్డ్ ఏసీపీ డాక్టర్ పరంజ్యోతి, బన్ను సొసైటీ జనరల్ మేనేజర్ రాజేందర్, మాజీ సర్పంచ్ బొల్లెబోయిన కిశోర్‌యాదవ్, ఎంపీటీసీ చిదురాల రజిత రాజు, నాయకులు తోట ప్రభాకర్, సాయి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం



చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

రాయపర్తి : కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈదెల కంటి రవీందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మైలారం, జగన్నాథపల్లి, కొండూరు, తదితర గ్రామాల్లో ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ఆదివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హామ్యానాయక్, రవీందర్‌రెడ్డి మాట్లాడారు. మండలానికి చెందిన మహిళలందరికీ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు నంగునూరి అశోక్, కుందూరు రత్నాకర్‌రెడ్డి, గబ్బెట బాబు, ఉల్లెంగుల యాదగిరి, బద్దం రంగారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి, చిర్ర మల్లయ్య, బొలగాని స్వర్ణ, బండి రాజేంద్రప్రసాద్, దురిశెట్టి రాజు, ఉబ్బని నవీన్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనకు చట్టబద్ధత కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

వర్ధన్నపేట : కులగణనకు చట్టబద్ధత కీలకమని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం (డీఎన్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు దశాబ్దాలుగా వెనుకబడుతున్నారని చెప్పారు. 1931 తర్వాత మళ్లీ ఇప్పుడు కులగణన చేపట్టడం అభినందనీయమని తెలిపారు. కులగణనతో బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో లబ్ధి చేకూరుతుందని చెప్పారు. కులగణన కోసం రూ.150 కోట్లు కేటాయించడంతోపాటు చట్టబద్ధత కల్పించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సగం రాజ్యాధికారం వచ్చినట్టవుతుందని తెలిపారు. కులగణనకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించినా నిధులు మాత్రం మళ్లిస్తుండడంతో సబ్‌ప్లాన్‌తో ప్రయోజనం లేని దుస్థితి నెలకొందని చెప్పారు. సమావేశంలో నాయకులు అరుణ్, కుమార్ పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో సత్తాచాటాలి

● డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి



బూత్‌లో పర్యటిస్తున్న విజయ్‌చందర్‌రెడ్డి

ఆత్మకూరు: రానున్న ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో ఆదివారం 'గావ్ చలో అభియాన్' కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన 100వ బూత్‌లో పర్యటించి మాట్లాడారు. మోదీ కృషితోనే జిల్లాలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు మార్గం సుగమం అయిందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని కార్యకర్తలను కోరారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, మాజీ జెడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ, గావ్‌చలో కార్యక్రమ మండల కోఆర్డినేటర్ బయ్య పైడి, కిసాన్ మోర్చా కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ బయ్య రమరాజు, బూత్ అధ్యక్షుడు పాయిరాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఆత్మకూరు: బాధితకుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆనంద్‌కుమార్ అన్నారు. మండలంలోని నీరుకుళ్లలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కొత్తపల్లి శ్రీకాంత్, పానుగోటి రమణాచారి కుటుంబాలను ఆయన ఆదివారం పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధితుల పిల్లలకు ఉచితంగా ఉన్నత విద్యను అందిస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పానుగోటి సత్యనారాయణ, కిన్నెర చందర్, ఉడుత మహేందర్, రాజేందర్, నీలం రాజు, దురిశెట్టి రాంబాబు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో కేసీఆర్ జన్మదిన వేడుక



నర్సంపేట : అమెరికాలోని డెలావేర్ యూఎస్ఏ నగరంలో బీఆర్‌ఎస్ యూఎస్ఏ, హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నారై బీఆర్‌ఎస్ సెల్ నాయకుడు పిన్న భాస్కర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడంతోపాటు రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు బీఆర్‌ఎస్, కేసీఆర్ సపోర్టర్లు ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ స్వయంగా రక్తదానం చేసి మాట్లాడారు. సీఎంగా రాష్ట్ర అభివృద్ధికి కేసీఆర్ కృషి చేశారని చెప్పారు. రక్తదాన శిబిర నిర్వహణకు సాయం చేసిన టిల్ మార్వా బ్లడ్ బ్యాంక్ ఆఫ్ డెలావేర్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



వర్ధన్నపేట : మండలంలోని కట్ర్యాలలో అంబేడ్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు దుప్పెల్లి అశోక్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడారు. రాజ్యాంగ రచయితగా అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు. సమాజంలోని ప్రతీఒక్కరు అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ ఔదార్యం



గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ నాగపురి శ్రీనివాస్, చాపర్తి కుమారస్వామిలకు రూ.5 వేలు చొప్పున సాయం అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడారు. రాంపూర్‌కు చెందిన శ్రీనివాస్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా, మనుగొండకు చెందిన కుమారస్వామి రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచాన పడ్డాడని తెలిపారు. ఆ ఇద్దరినీ ఆదుకునేలా సాయం అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి, బిట్ల శివప్రసాద్, పసుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధించుకోవాలి

ఐనవోలు : ఎస్సీ వర్గీకరణ ఉద్యమం చివరి దశకు చేరుకుందని ఈ ఉద్యమంలో అందరు పాల్గొని వర్గీకరణ సాధించుకోవాలని ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకుడు బిర్రు మహేందర్ పిలునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మెస్పీ ముఖ్య నాయకుల సమావేశం మండల అధ్యక్షుడు సింగారపు మాణిక్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బొక్కల నారాయణతో కలిసి మహేందర్ మాట్లాడారు. ఈ నెల 21న హనుమకొండ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని కోరారు. మాదిగ ఉప కులాలకు, ఎస్సీ వర్గీకరణను సమర్ధించే అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు చింత అశోక్, రాజారపు భిక్షపతి, బరిగెల వెంకటస్వామి, దుర్గాప్రసాద్, సూర్యం, స్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ శుభ్రతకు ఎస్సై చొరవ





పోలీస్‌స్టేషన్ ఆవరణలో పనులు చేయిస్తున్న ఎస్సై, పోలీస్ సిబ్బంది

రాయపర్తి : పోలీస్‌స్టేషన్‌లో శుభ్రతకు ఎస్సై వడ్డే సందీప్‌కుమార్ చొరవ తీసుకుంటున్నారు. ఆయన శాంతిభద్రతల పరిరక్షణతోపాటు పరిశుభ్ర పోలీస్‌స్టేషన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టు కనపడుతోంది. పోలీస్‌స్టేషన్ చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, పిచ్చిమొక్కలను తొలగించేందుకు తానే స్వయంగా రంగంలోకి దిగారు. సిబ్బందితో కలిసి శుభ్రతకు పనులు చేయిస్తున్నారు. విధుల్లో చేరిన వెంటనే పోలీస్‌స్టేషన్ ఆవరణలో, పరిసరాల్లో పరిస్థితిని చక్కదిద్దేందుకు పూనుకున్నట్లు తెలుస్తోంది. నాలుగు రోజులుగా పోలీస్‌స్టేషన్ చుట్టూ ఉన్న గుంతలను పూడ్చేందుకు జేసీబీతో పనులు చేయిస్తున్నారు. పిచ్చిమొక్కలను ఏఎస్సై సదానందం, పోలీస్ సిబ్బంది సురేశ్, తూళ్ల సంపత్, శ్రీనివాస్, రాజు, లక్ష్మణ్ తదితరులతో కలిసి శుభ్రం చేయిస్తుండడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వైన్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి పంట పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో సేవిస్తున్న పలువురికి ప్రత్యక్షంగా కలిసి కౌన్సెలింగ్ చేసి హెచ్చరించారు. రాత్రివేళల్లో గస్తీ తిరుగుతూ ప్రజల్లో ధైర్యం నింపుతున్నారు. పల్లెల్లో అపరిచితులు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచిస్తుండడం గమనార్హం.

జీవితంలో విద్యార్థి దశ కీలకం

● ఆర్డీఎఫ్ కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పర్వతగిరి : జీవితంలో విద్యార్థి దశ కీలకమని కల్లెడ ఆర్డీఎఫ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.జనార్దన్ తెలిపారు. మండలంలోని ఆ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఆదివారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. సీనియర్లు జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. క్రమశిక్షణతో చదువుకుని పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి కళాశాల, తల్లిదండ్రుల కీర్తిప్రతిష్టలు ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఏఓ ఏకాంబ్రం, సత్యనారాయణ, శ్రీలత, శ్రీనివాస్, రమేశ్, అనిల్, నాగరాజు, శ్రీరామ్మూర్తి, కమలేశ్, రేణు మండల్, చందూలాల్, మౌనిక, మహేశ్ పాల్గొన్నారు.

వేడుకగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

నెక్కొండ : మండల కేంద్రంలోని ప్రగతి హైస్కూల్‌లో 2003–04 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం వేడుకగా సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి స్నేహితులు ఒకరికొకరు సుమారు 20 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. పూర్వవిద్యార్థులు తమను, తమ కుటుంబాలను ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడిన పూర్వవిద్యార్థులు అదే పాఠశాలలో కలుసుకోవడంపై నాటి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ కోడూరి అశోక్‌కుమార్, పాఠశాల డైరెక్టర్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు కోడూరి కరుణాకర్, కదురు సాంబయ్య, చల్లా వెంకట్‌రెడ్డి, లిల్లీ పుష్ప, యూసుఫ్ అలీ, రాము, విద్యాసాగర్ పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న రాగసుధ, నాయకులు

నర్సంపేట : పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగాల రాగసుధ, ప్రజా సంఘాల నాయకుడు కొత్తకొండ రాజమౌళి, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మార్త నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ హాస్టల్‌ను వారి ఆధ్వర్యంలోని బృందం ఆదివారం సందర్శించి సమస్యలను అధ్యయనం చేసింది. అనంతరం రాగసుధ, రాజమౌళి, నాగరాజు మాట్లాడారు. హాస్టల్‌లో నీటి సౌకర్యం లేక విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి సైతం ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. బాత్‌రూములూ సరిగా లేవని తెలిపారు. భవనం శిథిలావస్థకు చేరుకుందన్నారు. హాస్టల్‌లో సరైన కనీస వసతులు కల్పించకుండా ప్రభుత్వం వివక్ష పాటిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్‌ను నూతన భవనంలోకి మార్చడంతోపాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని, హాస్టళ్లకు దోబీలను నియమించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవన్నారు.

ఆలయ పునఃప్రతిష్ఠలో భాగస్వాములవ్వండి

దామెర : మండల కేంద్రంలో తలపెట్టిన శివాలయం పునఃప్రతిష్ఠాపనలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని శివం ట్రస్ట్ చైర్మన్ బిల్లా రమణారెడ్డి ఆకాంక్షించారు. మండల కేంద్రంలో పునర్నిర్మించనున్న శివాలయం కోసం పలువురు దాతలు ట్రస్ట్‌కు ఆదివారం విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడారు. కాకతీయుల కాలం నాటి శివాలయం పునఃనిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. మార్చి 1 నుంచి 3 వరకు ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన, విదేశాల్లో స్థిరపడిన దాతలు ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాదారపు యాదగిరి, మాదారపు రవికుమార్, సదిరం పోచయ్య, రాయబారపు విజేందర్, పోలం వెంకటనర్సింహారెడ్డి, ట్రస్ట్ సభ్యులు గంగిడి శ్రీధర్ రెడ్డి, పోల్సాని అనిల్ రెడ్డి, చందుపట్ల సత్యవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డి, దామెరుప్పుల శంకర్, మేరుగు కుమార్, పోతుల కొమ్మాలు, వర్కేటి సత్యనారాయణ, మిరియాల రవి, కొమురయ్య తదితరులు ఉన్నారు.